
RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 230
బుధవారం, ఆగస్టు 05, 2026 , పేజీలు - 4 వెల : 2/-

# కేంద్రంపై జెన్ జీలో తీవ్ర వ్యతిరేకత ?

## అడ్డుకోని ఫేస్ బుక్, ఇన్ స్టాకు సమన్లు..!

**న్యూఢిల్లీ :** నీట్ సహా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అక్రమాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ పుట్టుక, విద్యార్థుల నిరసనలు, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి పరిణామాలు కేంద్రంపై సాధారణ ప్రజల్లో వ్యతిరేకత పెంచుతున్నాయా ? ముఖ్యంగా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుతున్న జెన్ జీలో ఈ వ్యతిరేకత ఎక్కువగా కనిపిస్తోందా ?, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వ్యతిరేకతను అడ్డుకునేందుకు సోషల్ మీడియా దిగ్గజం ఫేస్ బుక్ ఇన్ స్టా గ్రామ్ మాతృసంస్థ మెటా ప్రయత్నించడం లేదా ? దీంతో కేంద్రం మెటాను దారికి తెచ్చుకునేందుకు కీలక అడుగులు వేస్తోందా అంటే అవుననే సమాధానమే వస్తోంది.కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో చేపట్టిన నిరసనపై పోలీసులు ఉక్కుపాదం మోపడంతో భారీగా విద్యార్థులు గాయపడ్డారు. ఈ వీడియోలు సోషల్ మీడియాను



కమ్మేశాయి. దీంతో ప్రధాని మోడీ కేబినెట్ భేటీ నిర్వహించి ఇన్ స్టాలో యాక్టివ్ గా ఉండాలంటూ తన మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం తానే రంగంలోకి దిగి ఇన్ స్టాలో విద్యార్థులను ఉద్దేశించి వీడియోలు చేయడం ప్రారంభించారు. ఇలా చేసిన ఓ వీడియోను ఫేస్ బుక్ తొలగించింది. దీనిపై కేంద్రం భగ్గుమంది. దీంతో మెటా క్షమాపణలు చెప్పింది. అయినా కేంద్రం ఆగ్రహం తగ్గలేదు. ఆరా తీస్తే కేంద్రం ఆగ్రహం వెనుక మరో కీలక కారణం ఉంది.అదే ప్రభుత్వ వ్యతిరేకత. కేంద్ర ప్రభుత్వంపై ఈ మధ్య కాలంలో పెరిగిన వ్యతిరేకతకు అద్దం పట్టేలా సోషల్ మీడియాలో వీడియోల సంఖ్య, వాటి తీవ్రత కూడా పెరిగింది. దీన్ని అడ్డుకునేందుకు గతంలోలా మెటా ప్రయత్నించడం లేదన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఇలా విచ్చలవిడిగా వీడియోలు వెల్లువెత్తడం, వాటిని భారీగా యువత లైక్, షేర్ చేయడం జరుగుతోందని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధాని వీడియోను తొలగించారన్న కారణంతో మెటా పబ్లిక్ పాలసీ విభాగాధిపతి జోయెల్ కాప్లాన్‌కు, ఇన్‌స్టాగ్రామ్‌కు కేవాలని సమన్లు పంపింది.

### ప్రభుత్వ ధాన్యం మళ్లిస్తే

# క్రిమినల్ కేసులు

**: మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, ఆగస్టు 04:** రాష్ట్రంలో కస్టమ్ మిల్లింగ్ బియ్యం బకాయిలు పడి, ప్రభుత్వ ధాన్యాన్ని మళ్లించిన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపడానికి సిద్ధమైంది. సచివాలయంలో పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎంఆర్ ప్రక్రియలోని ప్రతి ధాన్యపు గింజ ప్రజల ఆస్తి అని, ప్రజాధనంతో పాటు ప్రభుత్వ ధాన్యాన్ని రికవరీ చేయడానికే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.గత 10 నుంచి 12 ఏళ్ల కాలంలో జరిగిన సీఎంఆర్ కార్యకలాపాలపై సమగ్రమైన 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. మిల్లుల వారీగా పక్కా ప్రణాళికతో, నిర్దిష్ట కాలపరిమితితో బకాయి ఉన్న బియ్యం, ఆదేశించారు.

### సెప్టెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు

# టీ-ఫైబర్ ఇంటర్నెట్

**: మంత్రి శ్రీధర్ బాబు..**



**హైదరాబాద్:** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ (ం-ూజౌూచీ) నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు.

### మెటాపై కేసు నమోదు చేసిన ఆ డీసీపీని..

# రేవంత్‌రెడ్డి బదిలీ చేశారు

**హైదరాబాద్, ఆగస్టు 4 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలి పారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు.
సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నాయి..గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు



రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు.సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించాం..సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు ౖఖాజ బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి తెలిపారు.

### తెలంగాణలో అగమ్యగోచరంగా

# ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి

**: హరీశ్‌రావు**




**హైదరాబాద్, ఆగస్టు 4 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ూఎవూ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికార యంత్రాంగమే లేకుండా పోయింది..ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రస్తావించారు.

### సైనిక్ స్కూళ్ల ప్రైవేటీకరణపై రాహుల్ గాంధీ ఆగ్రహం..

# ఆధారాలు చూపించాలన్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ :** దేశంలోని సైనిక స్కూళ్లను ప్రైవేటీకరించడంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. సైనిక్ స్కూళ్లను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఆన్ డిఫెన్స్ మెంబర్స్‌కు సంబంధించిన సమావేశం మంగళవారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి ఈ కమిటీలో సభ్యులైన కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, కార్తీ చిదంబరం, పవన్ ఖేరా, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, బీజేపీ ఎంపీలు రాధా మోహన్ సింగ్, సుధాన్షు త్రివేదితోపాటు పలువురు సభ్యులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా సైనిక్ స్కూళ్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సైనిక్ స్కూళ్లను ప్రైవేటీకరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో అనేక సైనిక స్కూళ్లను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని, ఇదే సమయంలో ఆర్ఎస్ఎస్‌తో సంబంధం కలిగిన వారి చేతుల్లో విద్యాసంస్థల్ని పెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణల్ని బీజేపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. దీనిపై ఆధారాలుంటే సమర్పించాలని రాహుల్‌కు సూచించారు. సరైన ఆధారాలు,



డాక్యుమెంట్లు లేకుండా ఆరోపణలు చేయడం తగదని సూచించారు.రాహుల్ చేసిన ఆరోపణలపై ఈ కమిటీ చైర్మన్, బీజేపీ ఎంపీ రాధా మోహన్ సింగ్ కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. సైనిక స్కూళ్ల ప్రైవేటీకరణ జరుగుతుందన్న అంశంపై ప్రభుత్వం నుంచి పూర్తి నివేదిక కావాలని ఆయన కోరారు. ఈ అంశంలో ప్రభుత్వ పాత్ర అధికారులను ఆదేశించారు.

# సామాన్యులకు చంద్రబాబు శుభవార్త..

## త్వరలో తక్కువ ధరలకు కందిపప్పు, వంటనూనెలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుపేదలకు శుభవార్త. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన బియ్యం ధరల నేపథ్యంలో సబ్సిడీపై బియ్యం ఇవ్వడానికి సంకల్పించిన ప్రభుత్వం సబ్సిడీ ధరల పైన బియ్యాన్ని మార్కెట్లలో అందుబాటులోకి తెచ్చింది. ఇక తాజాగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నిరుపేదలకు లబ్ధి కలిగించే మరొక కీలక నిర్ణయం తీసుకొని ఈ మేరకు ప్రకటన చేశారు.రైతు బజార్ల ద్వారా కందిపప్పు, వంట నూనెత్వరలోనే రైతు బజార్ల ద్వారా కందిపప్పు, వంట నూనెలు తక్కువ ధరకు విక్రయిస్తామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే అందిస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు మరిన్ని నిత్యవసర వస్తువులను కూడా మార్కెట్లో అందుబాటులోకి తీసుకురావడానికి నిర్ణయం తీసుకుంది. ఇది పెరిగిన ధరలతో నిత్యావసరాలను




కొనుగోలు చేసుకోలేకపోతున్న వారికి ఒక పెద్ద ఉపశమనం. ఇప్పటికే తక్కువ ధరలకు బియ్యం అందిస్తున్న సర్కార్ఇక ఇదే విషయాన్ని వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్ బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో, బియ్యం ధరలను తగ్గించి ప్రజలకు ఊరట కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రస్తుతం బిపిటి స్టీమ్డ్ రైస్ 52 రూపాయలకు, బిపిటి రా బియ్యం కిలో 50 రూపాయలకు విక్రయిస్తున్నారు. రాష్ట్రంలోని 150 రైతు బజార్లు, 500 రైస్ మిల్ అవుట్ లెట్ల ద్వారా ఈ సేవలు అందిస్తున్నారు.నిరుపేద మధ్యతరగతి ప్రజల కోసం నిర్ణయంఇదే క్రమంలో కందిపప్పు, పామాయిల్ వంటి వాటిని కూడా తక్కువ ధరకు అందించాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ధరల స్థిరీకరణ పైన నిరంతరం దృష్టి సారిస్తున్న ప్రభుత్వం, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడం కోసం చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని ఏపీ పౌరసరఫరాల శాఖ నాదెండ్ల మనోహర్ తెలిపారు.

### కోర్టుకెక్కిన 25 రాష్ట్రాలు

# ట్రంప్‌నకు దిమ్మతిరిగే షాక్!



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలు సొంత దేశంలోనే తీవ్ర నిరసనలకు దారితీస్తున్నాయి. "వెట్టిచాకిరీ/బలవంతపు శ్రమ" నిరోధక నిబంధనల పేరుతో యూరోపియన్ యూనియన్ సహా దాదాపు 60కి పైగా దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధిస్తూ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయం చట్టవిరుద్ధమని, అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆరోపిస్తూ ఏకంగా 25 అమెరికన్ రాష్ట్రాలు కలిసి అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వంపై కోర్టులో యుద్ధం ప్రకటించాయి.కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రోబ్ బొంటా నాయకత్వంలో ఆరిజోనా, ఒరెగాన్, న్యూయార్క్, వాషింగ్టన్ సహా 25 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ అమెరికా అంతర్జాతీయ వాణిజ్య కోర్టులో ఈ దావా వేశారు. అమెరికాలోకి వచ్చే మొత్తం దిగుమతుల్లో 99.4 శాతం భాగస్వామ్యం ఉన్న 80కి పైగా దేశాలపై ఈ భారం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ చట్టాలను ఉల్లంఘిస్తూ, అమెరికా ప్రజలపై నిత్యావసరాల భారాన్ని పెంచేందుకు పదే పదే ప్రయత్నిస్తున్నారని, గతంలో కోర్టులు కొట్టివేసిన పన్నుల విధానాన్నే మళ్లీ కొత్త పేరుతో తీసుకొచ్చారని తీవ్ర స్థాయిలో విమర్శించారు.సాధారణంగా 1974 వాణిజ్య చట్టం సెక్షన్ 301 ప్రకారం ఏదైనా దేశంపై సుంకాలు విధించాలంటే కనీసం ఏడాది పాటు సమగ్ర విచారణ జరపాల్సి ఉంటుంది. కానీ యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కార్యాలయం విచారణ రాష్ట్రాలు కోర్టు దృష్టికి తీసుకెళ్లాయి.

# వడియారం గ్రామంలో “డ్రై డే, ఫ్రై డే” కార్యక్రమం

**- సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన**



**చేగుంట ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం గ్రామంలో సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో “డ్రై డే, ఫ్రై డే” కార్యక్రమం నిర్వహించడంజరిగింది. వర్షాకాలంలో దోమల వ్యాప్తి, డెంగ్యూ, మలేరియా వంటి అంటురోగాలు రాకుండా ఉండేందుకు ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువుల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయికుమార్ గౌడ్ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పరిశీలించి, పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.”డ్రై డే” పాటించి ఇళ్లలో, చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి: ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్

**-- బొల్లారంలో 12 వాహనాలు సీజ్**







**జిన్నారం, ఆగస్టు 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం సర్వీస్ రోడ్డుపై పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని మరియు నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు కలిగిన మొత్తం 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు. వాహనదారులు ఎల్లప్పుడూ తమ వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలి. కొందరు నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు మారుస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మోటారు వాహన చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు,” అని ఆయన హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఎస్ఐ అక్షిత, ఎస్ఐ కిష్టారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి దీపాలకు అల్లుకున్న చెట్లు - ప్రమాదం ముంచుకుంటోంది

**- పోలంపల్లి గ్రామ ప్రజల ఆందోళన**

**చేగుంట, ఆగస్టు 04 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో కరెంటు వీధి దీపాల స్తంభాల చుట్టూ చెట్లు విచ్చలవిడిగా పెరగడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ తీగల మధ్యలో చెట్లు ఉండడంతో వర్షాకాలంలో ఈదురు గాలులు వచ్చినప్పుడు షార్ట్ సర్క్యూట్ లేదా కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులుభయ పడుతున్నారు. ఇప్ప టికైనా గ్రామంలో ఎక్కడైనా వీధి దీపాల కింద కరెంట్ తీగలకు అల్లుకున్న చెట్లను గుర్తించి తక్షణమే తొలగించే చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పేదరికం, సామాజిక వివక్షలే మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలు

**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ అజెలియు నియుమై**





**పటాన్ చెరు, ఆగస్టు 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పేదరికం, నిరుద్యోగం, లింగ అసమానత, సామాజిక వివక్షలను మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా హైదరాబాదు విశ్వవిద్యాలయం, సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అజెలియు నియుమై అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆధ్వర్యంలో ‘భారతదేశంలో మానవ అక్రమ రవాణాపై అంతర్ విభాగ పరిశోధన ఎదుర్కొంటున్న సవాళ్లు’ అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. జీఎస్ హెచ్ఎస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నియుమై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా యొక్క సంక్లిష్టమైన, బహుముఖ స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దీనిని ఒకే విజ్ఞాన శాస్త్ర దృక్కోణంతో అర్థం చేసుకోలేమని ఆమె స్పష్టీకరించారు. అక్రమ రవాణాకు ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక అంశాలలో మూలాలు ఉన్నాయని, అందువల్ల దీనికి సోషియాలజీ, చట్టం, ప్రజా విధానం, అర్థశాస్త్రం, ప్రజారోగ్యం, సాంకేతికతతో కూడిన అంతర్ విభాగ పరిశోధన విధానం అవసరమని చెప్పారు. అక్రమ రవాణా కేసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, శిక్షా రేట్లు తక్కువగా ఉన్నాయని, దీనివల్ల చాలా మంది నేరస్థులు శిక్ష ను ంచి తప్పించుకుంటున్నారని డాక్టర్ నియుమై అన్నారు. ఆధునిక బానిసత్వాన్ని పోలిన రూపాలలో మానవ అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందన్నారు. వ్యవస్థీకృత నేర నెట్ వర్కులు ఈ రంగంలో పరిశోధనను ప్రత్యేకంగా సవాలుగా మారుస్తున్నాయని విచారం వెలిబుచ్చారు. అర్థవంతమైన క్షేత్రస్థాయి పని కోసం బాధితులతో నమ్మకాన్ని పెంచుకోవడం చాలా అవసరమని, అదే సమయంలో వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో, బాధితులకు మద్దతు ఇవ్వడంలో సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ చేసిన కృషిని డాక్టర్ నియుమై ప్రత్యేకంగా గుర్తిస్తూ, ప్రజ్వల, చైతన్య మహిళా మండలి, మై ఛాయిసెస్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారాన్ని ఆమె ప్రశంసించారు. అక్రమ రవాణాను అరికట్టడానికి బలహీన వర్గాల కోసం పటిష్టమైన విధానాలు, పునరావాస చర్యలు, ఆర్థిక సహాయం అవసరమని డాక్టర్ నియుమై నొక్కి చెప్పారు. బాధితులు సమాజంలో తిరిగి కలిసిపోవడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సామాజిక కళంకం తరచుగా తిరిగి అక్రమ రవాణాకు దారితీస్తుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ నియుమై జవాబిస్తూ, విధాన రూపకర్తలకు సమాచారం అందించడం, భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహితంగా మార్చడానికి సమర్థవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయడంలో తోడ్పడటమే తన పరిశోధన అంతిమ లక్ష్యమని అన్నారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ వ్యాపారం తరువాత ప్రపంచంలో అత్యంత లాభదాయకమైన వ్యవస్థీకృత నేరాలలో మానవ అక్రమ రవాణా ఒకటి ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు, పరిశోధకులు, చట్ట అమలు సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. తొలుత, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ అతిథిని స్వాగతించగా, అదే విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రోమా భట్టాచార్య వందన సమర్పణ చేశారు.

# మక్కారాజ్ పేట్ అంగన్వాడీలో తల్లిపాల వార్షికోత్సవం

**- గర్భిణీలు, బాలింతలకు అన్నప్రాసన - తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన**



**చేగుంట ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం మక్కారాజ్ పేట్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టకరమని, పిల్లల ఎదుగుదలకు అత్యవసరమని అంగన్వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్యామల , టీచర్లు మంజుల, అఖిల, గ్రామ సర్పంచ్ రేఖ సురేష్ రెడ్డి గ్రామ సెక్రటరీ గణేష్ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి భరోసా

**- అనారోగ్యంతో బాధపడుతున్న సాయినాథ్ నాయక్‌ను పరామర్శించిన ఆదర్శ్ రెడ్డి దంపతులు**





**పటాన్‌చెరు ఆగస్టు 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పటాన్‌చెరు నియోజకవర్గం, భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం ఐ జి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సునీత కుమారుడు సాయినాథ్ నాయక్ అరుదైన నరాల-కండరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి మరియు భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి సాయినాథ్ నాయక్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా సాయినాథ్ నాయక్ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించారు. మెరుగైన వైద్య చికిత్స అందేలా బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చికిత్స నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో పాటు, భవిష్యత్తులోనూ అవసరమైన అన్ని రకాల సహకారాలను అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తన కార్యకర్తలు మరియు వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని, నాయకులు, కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే పార్టీ ప్రధాన బాధ్యతగా భావిస్తుందని పేర్కొన్నారు. సాయినాథ్ నాయక్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాణి యాదవ్, అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో భార్యతో గొడవ - ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**- ఇబ్రహీంపూర్ గ్రామంలో విషాదం**

**చేగుంట ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కొమ్ము మోహన్(37), తండ్రి రామయ్య, కులం ఎస్సీ మాదిగ, వృత్తి వ్యవసాయం గారు మద్యం మత్తులో తన భార్యతో గొడవపడ్డారు. క్షణికావేశంలో ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ ఘటనపై మృతుని భార్య కొమ్ము వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికే మా ప్రాధాన్యం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- వావిలాల జడ్పీ పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం**
**- పరిశ్రమలు మరింతగా సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి**





జిన్నారం ఆగస్టు 04: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధిలో పారిశ్రామిక వర్గాల భాగస్వామ్యం మరింత పెరగాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మినీ ఇండియాగా విరాజిల్లుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు చదువుకుంటున్నారని, వాటి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో, 'బాల వికాస ఫౌండేషన్' ఆధ్వర్యంలో సుమారు రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.విద్యార్థులకు ఎమ్మెల్యే పిలుపు:ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదివి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. చదువును కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, సమా జానికి ఉపయోగపడే మంచి వ్యక్తు లుగా ఎదగడానికి ఒక సాధనంగా భావించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే అక్కడ సీసీ రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్యను అక్కడికక్కడే ఆదేశించారు. విద్యారంగ అభివృద్ధికి బాల వికాస ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నియోజకవర్గంలోని ఇతర పరిశ్రమలు సైతం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను విద్యారంగ అభివృద్ధికి కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస ఫౌండేషన్ అధ్యక్షులు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో-ఆప్షన్ సభ్యులు రవీందర్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రోగ్రామ్ మేనేజర్ తిరుపతి, మోల్డ్ టెక్ పరిశ్రమ ప్రతినిధి ఉగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిటిఆర్టియు లక్ష్యం.

- పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి





రేగొండ,ఆగస్టు4
ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార లక్ష్యంతో పని చేసే సంఘం పిఆర్టియు అని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం రేగొండ,గోరికొత్తపల్లి మండలాల్లో ప్రారంభమైన పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రేగొండ మండలం లో ముందుగా జెడ్ పి హెచ్ ఎస్ మడతపల్లి, గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ హెచ్ పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం లాంఛనంగా పిఆర్ టి యు నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగురి సుబాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు అని, పిఆర్టియు లో సభ్యత్వం తీసుకొని సంఘాన్ని మరింత బలపరచాలని కోరారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలైన పెండింగ్ డి ఏ లు, నూతన పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దు, వీటి పైన ఈ ఆగస్టు లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే, సెప్టెంబర్ 1 నుంచి పి ఆర్ సి అమలు చేసేంతవరకు.. నిరవధికంగా ధర్నా కార్యక్రమంలోకి పి ఆర్ టి యు దిగుతుందని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేగొండ మండల పిఆర్టియు అధ్యక్షులు దుస్స సదాకర్ మాట్లాడుతూ... మండల స్థాయిలో ఉపాధ్యాయ వర్గానికి ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకు వస్తే... వాటిని తప్పకుండా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని,ఆగస్టు 31 లోగా పిఆర్సి అమలు చేయకపోతే సెప్టెంబర్ 1 నుంచి పిఆర్సి అమలు అయ్యే వరకు నిరవధిక సమ్మెలో పాల్గొనడానికి అందరు సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు, అనంతరం యుపిఎస్ లింగాల ,పిఎస్ రంగయ్యపల్లి, జెడ్ పి ఎస్ ఎస్ రంగయ్యపల్లి ,జెడ్ పి హెచ్ ఎస్ రేపాక , పిఎస్ రేపాక, జెడ్ పి హెచ్ ఎస్ తిరుమలగిరి, జెడ్ పి హెచ్ ఎస్ జగ్గయ్యపేట, జడ్పిహెచ్ఎస్ గోరి కొత్తపల్లి పాఠశాలలో ఈరోజు పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా, మండల బాధ్యులైన ..పో తర్ల సతీష్, గట్ల శివప్రసాద్, ఎండి రంజాన్, శ్యామ్, మధుసూదన్ రెడ్డి, గిరిధర కృష్ణ, సాంబ రెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు

**... పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు!**



అమీన్ పూర్, ఆగస్టు 04: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసి, ఇష్టానుసారంగా సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అక్రమ కన్స్ట్రక్షన్లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి.అసలు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది?అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి: నగర పాలక సంస్థ నుంచి నిర్దిష్ట నిబంధనల మేరకు అనుమతులు పొంది, క్షేత్రస్థాయిలో మాత్రం దానికి విరుద్ధంగా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల అండదండలు: స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారుల కుమ్మక్కు మరియు లాలూచీ వల్లే ఈ అక్రమాలకు అంతులేకుండా పోతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.పెడచెవిన పెడుతున్న ఫిర్యాదులు: ఈ అక్రమ కట్టడాలపై స్థానికులు ఎంతమంది ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు, కనీస చర్యలు కూడా శూన్యంగా మారాయి.ఇలాగే ఉదాసీన వైఖరిని కొనసాగిస్తే అమీన్ పూర్ ప్రాంత భవిష్యత్తు పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతుందని పౌరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు విజిలెన్స్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష విచారణ జరిపించాలని... నిబంధనలను ఉల్లంఘిస్తున్న అక్రమ బిల్డర్లపై, వారికి సహకరిస్తున్న అవినీతి అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు తీవ్రంగా కోరుతున్నారు.

# తాడి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..



రేగొండ,ఆగస్టు4 జీవనోపాధి కోసం తాడి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి కింద పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలం కొడవటంచ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మూల చంద్ర మౌళి వృత్తిరీత్యా తాడి చెట్లు ఎక్కి కల్లు గీస్తూ జీవనం సాగిస్తున్నాడు. వృత్తిలో భాగంగా చంద్రమౌళి యథావిధిగా చెట్టు ఎక్కిన అతను కల్లు దించుతుండగా ప్రమాదవశత్తు కాలుజారి కింద పడ్డాడు. స్థానికులు వెంటనే గమనించి 108 అంబులెన్స్ ద్వారా అతన్ని హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు. నిరుపేద అయిన చంద్రమౌళి కి ప్రభుత్వం సహాయమందించి వైద్య చికిత్సలు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఐవీఎఫ్ ఫెర్టిలిటీ చికిత్సలు చేయించుకుంటున్నారా - ఏఆర్‌టీ చట్టం ఏం చెబుతుందో తెలుసా?

**హైదరాబాద్ :** తెలంగాణలో మొత్తం సంతానోత్పత్తి రేటు దాదాపు 1.5 పిల్లలకు పడిపోయింది. దీనిపై నోవా ఐవీఎఫ్? ఫెర్టిలిటీ, హైదరాబాద్ చర్చ కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఇది పారదర్శకమైన, నైతిక ఫెర్టిలిటీ సంరక్షణ పెరుగుతున్న అవసరాన్ని ఎత్తి చూపింది. ఫెర్టిలిటీ చికిత్సలు పొందే ముందు రోగులు ఏఆర్‌టీ చట్టం (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ రెగ్యులేషన్? యాక్ట్? 2021) గురించి తెలుసుకోవడంపై అవగాహన కల్పించింది. అసిస్టెడ్? రిప్రొక్టివ్? టెక్నాలజీ (ఏఆర్‌టీ)లో భారతదేశం ప్రజా విశ్వాసాన్ని ఎలా బలోపేతం చేయగలదో చర్చించడానికి అనేక రంగాల నిపుణులు పాల్గొన్నారు.1.5కి పడిపోయిన సంతానోత్పత్తి రేటు : బిల్డింగ్ ట్రస్ట్, ఎథిక్స్ అండ్ అవేర్‌నెస్ ఇన్ అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) అనే ప్యానెల్ చర్చకు నోవా ఐవీఎ? ఫెర్టిలిటీ క్లినికల్ డైరెక్టర్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ హిమ దీప్తి మోడరేటర్?గా వ్యవహరించారు. ప్యానెలిస్టులుగా సీనియర్ హెల్త్? జర్నలిస్ట్? కనిజా గరారీ, సీనియర్? మెడికో లీగల్‌కన్సల్టెంట్ డాక్టర్ గీతేంద్ర శర్మ, నోవా ఐవీఎఫ్? ఫెర్టిలిటీ సీఈవో శోభిత్? అగర్వాల్ ఉన్నారు. దాదాపు 6 గంటలలో ఒకరిని సంతానలేమి సమస్య ప్రభావితం చేస్తుందని, అదే సమయంలో తెలంగాణ మొత్తం సంతానోత్పత్తి రేటు దాదాపు 1.5 కి పడిపోయిందని, ఇది ఫెర్టిలిటీని ప్రజారోగ్య సంభాషణలో కీలకమైన భాగంగా మారుస్తుందని ప్యానెలిస్టులు పేర్కొన్నారు. రోగులు రిజిస్టర్డ్? ఫెర్టిలిటీ క్లినిక్?లను గుర్తించడానికి, ఏఆర్టీ చట్టం కింద తమ హక్కులను అర్థం చేసుకోవడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని, తద్వారా వారు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోగలరని స్పష్టం చేశారు.చట్టం కల్పించే రక్షణపై అవగాహన : ఐవీఎఫ్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ సిటీ ఏసీపీ మురళి కృష్ణ తెలిపారు. సాంకేతికత




ఎంత వేగంగా పురోగమిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమ మార్గాలను అనుసరించే వ్యక్తుల వల్ల దుర్వినియోగాలు కూడా జరుగుతున్నాయి. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకుని, నేరస్థులను శిక్షించేందుకు అసిస్టెడ్? రీప్రొడక్టివ్? టెక్నాలజీ చట్టం 2021 ఒక బలమైన చట్టపరమైన వ్యవస్థను అందిస్తోంది. నోవా ఐవీఎఫ్?తో పాటు దేశంలోని అన్నిఫెర్టిలిటీ సంస్థలు ఈ చట్టానికి సంబంధించిన వివరాలను తమ కేంద్రాల్లో స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు, రోగులకు వారి హక్కులు, చట్టం కల్పించే రక్షణలపై అవగాహన కల్పించాలని ఏసీపీ మురళి కృష్ణ కోరారు."ఏఆర్?టీ చట్టం ఫెర్టిలిటీ సంరక్షణలో ఎంతో అవసరమైన నిబంధనలను తీసుకువచ్చింది. చట్టం అమలులో ఉన్నప్పటికీ రోగులు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి. నైతిక ఫెర్టిలిటీ సంరక్షణ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి. చికిత్స నిర్ణయాలు తీసుకునే ముందు పారదర్శకమైన సమాచారాన్ని పొందేందుకు వీలుండాలి. నోవా ఐవీఎఫ్? ఫెర్టిలిటీ వద్ద అసిస్టెడ్? రిప్రొడక్షన్?లో ప్రజా విశ్వాసాన్ని పెంపొందించడానికి విధాన నిర్ణేతలు, నియంత్రకులు, చట్ట అమలు అధికారులు, మీడియా మధ్య సమగ్ర సహకారం అవసరమని గట్టిగా నమ్ముతున్నాం. నైతిక ఫెర్టిలిటీ సంరక్షణ ప్రదాతలుగా కేవలం ఫెర్టిలిటీ చికిత్సలను అందించడమే కాకుండా రోగులకు సాధికారత కల్పించడం మా బాధ్యత" – శోభిత్? అగర్వాల్?, నోవా ఐవీఎఫ్? ఫెర్టిలిటీ సీఈఓఏఆర్?టీ చట్టానికి అనుగుణంగా క్లినిక్?లు : నోవా ఐవీఎఫ్? ఫెర్టిలిటీ నిర్వహించిన ప్యానెల్? చర్చ భారతదేశ అసిస్టెడ్? రిప్రొడక్టివ్? టెక్నాలజీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కేవలం నియంత్రణ పాటించడం కంటే ఎక్కువ అవసరమని తేల్చింది. ప్రత్యేకంగా తగ్గుతున్న జననాల రేటును ఎదుర్కొంటున్న తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఫెర్టిలిటీ అనేది ప్రజారోగ్య ప్రాధాన్యతగా మారుతున్నందుకు ఏఆర్?టీ చట్టానికి అనుగుణంగా ఉండే క్లినిక్?లను ఎలా ఎంచుకోవాలో ప్రతి జంటకు అవగాహన ఉండేలా పారదర్శక, నైతిక, నాణ్యమైన ఫెర్టిలిటీ సంరక్షణను పొందేలా చూడటం అందరి బాధ్యతని వైద్యులు చెబుతున్నారు."నైతిక జర్నలిస్టులుగా, సంతానలేమిపై శాస్త్రీయ వాస్తవాలను, తప్పుడు సమాచారాన్ని వేరు చేయడం మా బాధ్యత. సంతానలేమితో ముడిపడి ఉన్న కళంకాన్ని తగ్గించడం, తనిఖీ చేయని సమాచారంపై జంటలను నిరుత్సాహపరచడం కూడా మా ముఖ్య ఉద్దేశ్యం"–

# బాలానగర్‌లో విద్యుదాఘాతంతో గుర్తుతెలియని యువకుడి మృతి

బాలానగర్ ఆగస్టు 05)
సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ టీ-జంక్షన్ వద్ద సోమవారం అర్ధరాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం విద్యుదాఘాతానికి గురై సుమారు 30 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



ఘటనపై విచారణ చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు, బాలానగర్ టీ-జంక్షన్‌లోని శ్రీ మల్లికార్జున చెరకు రసం దుకాణం వద్ద విద్యుత్ షాక్‌కు గురికావడం వల్లే యువకుడు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రస్తుతం మృతుడి గుర్తింపు కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతడిని గుర్తించ గలిగిన వారు వెంటనే బాలానగర్ పోలీసులను సంప్రదిం చాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపగా, విద్యుత్ భద్రతా ప్రమాణాలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# తెలంగాణ వ్యాప్తంగా మేఘావృతమైన ఆకాశం - హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

**హైదరాబాద్ :** నైరుతి రుతుపవనాలు కదులికలు చురుగ్గా ఉన్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశముందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. అంతేకాకుండా ఎల్లో అలర్ట్? కూడా జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో సోమవారం ఉత్తర తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్లు, వికారాబాద్, సంగారెడ్డి వంటి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం తేలికపాటిగా మొదలైన వర్షం రాత్రికి ఉధృతంగా మారింది. గంటల తరబడి కురిసిన వానతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రహదారులపై భారీగా



నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అక్కడక్కడ ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైడ్రా, మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో పంపింగ్ మోటార్లతో నీటిని తొలగించే పనులు కొనసాగించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, మలక్‌పేట్, చంపాపేట్, చాదర్‌ఘాట్, అసెంబ్లీ, లక్డీ కా పూల్, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బాచుపల్లి, నిజాంపేట్, కుత్బుల్లాపూర్‌లో కురిసిన వర్షానికి నీరు రోడ్లపైకి చేరడంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. ఈ వర్షంతో నగర జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మరోవైపు వాతావరణ శాఖ మరో 24 గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్‌తో పాటు మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. నగరంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీళ్లు చేరాయి. ఉదయం ప్రజ జీవనానికి ఏ విధంగా ఇబ్బంది ఉండకూడదని హైడ్రా అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ సేవలందించింది. నగరవ్యాప్తంగా వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో హైడ్రా ఐ=ఖీ, వీ=ు బృందాలు సేవలు అందించాయి. రహదారుల్లో నిలిచిన వరద నీటిని సాఫీగా డ్రైనేజీల్లోకి పంపేసింది. వర్షం ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని.., క్షేత్ర స్థాయిలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి హైడ్రా అధికారుల సూచనలు చేస్తూ సిబ్బందితో పని చేయించారు. అవసరమైన చోట వెనువెంటనే సహాయక చర్యలతో పరిస్థితులు చేయిదాటిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ నాశనం చేస్తున్నారు

**న్యూఢిల్లీ:** ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించా రు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు. ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని



పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై పెట్టాలని

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరప్రత్రాలు ఆవిష్కరణ

**దమ్మపేట, ఆగస్టు 04 :** ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ నెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ ప్రతి గూడెంలో ఆదివాసి జెండా ఎగురవేయాలన్నారు. జాతి ఐక్యతను చాటాలని, తమ జాతి హక్కులను, చట్టాలను రక్షించడానికి బలమైన




ఉద్యమం నిర్మించే దిశగా యువత అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రతి ఒక్క ఆదివాసి జిల్లా ప్రధాన కేంద్రమైన కొత్తగూడెంలో నిర్వహించే భారీ సాంస్కృతిక ర్యాలీకి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, ఆదివాసి సంక్షేమ రాష్ట్ర నాయకుడు గడ్డం వెంకటేశ్వరరావు, ఆదివాసి యువ నాయకుడు కాకా రమేశ్ పాల్గొన్నారు.

# ఫ్యాబ్రిక్ డై, సింథటిక్ కలర్స్‌తో మసాలాల తయారీ

**హైదరాబాద్, ఆగస్టు 4 :** హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశామని భాగ్యనగర సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఆ మసాలాల్లో హానికర రసాయనాలు..ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాల తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్,



ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. ఈ మసాలాలతో కేన్సర్..కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో కేన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదమని తెలిపారు. ఎ– ఖీూఇు ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారం స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# ఇక హద్దులు పక్కాగా..గట్టు పంచాయతీలకు తెర

**జమ్మికుంట(కరీంనగర్):** నిజాం కాలంలో చేసిన సర్వేను ప్రమాణికంగా తీసు కుని ఇప్పటి వరకు భూముల సరిహద్దులు నిర్ణయిస్తున్నారు. సాధారణంగా ప్రతి 30ఏళ్లకు ఒకసారి భూ సర్వే చేయాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు దానిని నిర్లక్ష్యం చేశాయి. దీంతో ప్రభుత్వ భూములు సైతం కబ్జా కావడంతోపాటు సరిహద్దు వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి రీసర్వే ప్రక్రియను అత్యాధునికమైన డీజీపీఎస్ (డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషన్ సిస్టమ్) విధానం ద్వారా నిర్వహిస్తోంది. ఈ సర్వేకు భూ భారతి పోర్టల్ ద్వారా జీపీఎస్ వెరిఫైడ్ ల్యాండ్ మ్యాపింగ్ సాంకే తికతను ఉపయోగిస్తున్నారు. ఉపగ్రహ ఆధారిత అక్షాంశాలు, రేఖాంశాలు ద్వారా భూమి సరిహద్దులను డిజిటల్‌గా లాక్ చేస్తారు. దీనివల్ల ఒకరి భూమిని మరొకరు




క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉండదు. గ్రామాల్లో ప్రధాన సమస్యలైన గెట్లు జరపడం, ఒకరి భూమిని మరొకరు ఆక్రమించుకోవడం, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, సంక్షేమ పథకాలను దొడ్డిదారిన పొందుతున్నటువంటి వారికి ఈ భూ భారతి చట్టం ద్వారా చెక్ పడనుంది. సాగు భూ ముల రిజిస్ట్రేషన్లలో సరిహద్దు మ్యాప్‌లను అను సంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిబంధన లను అమల్లోకి తెచ్చింది. ప్రతి పట్టాదారుకు భూధార్ అనే పేరుతో ఒక నంబర్‌ను కేటాయి ంచి, వారికి సంబంధించిన పూర్తి భూమి వివరాలు అందు లో పొందుప రుచుతారు. క్యూ ఆర్ కోడ్‌ను కేటాయించి, ఎల్‌పీఎమ్ విధానం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) ద్వారా రైతులకు సంబంధించిన పూర్తి వివరాలను క్రోడీకరించ నున్నారు. రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి సరిహ ద్దులు ఒకేలా ఉండేలా చూసి వివాద రహిత భూ మిగా గుర్తిసారు. రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూమికి ఒక ప్రత్యేక భూధార్ నంబర్‌ను కేటాయిస్తున్నారు. మనిషికి ఆధార్ కార్డు ఎలాగో, భూమికి ఈ భూధార్ కార్డు అలా పనిచేస్తుంది. ఇందులో భూమి విస్తీర్ణం, సరిహద్దుల మ్యాప్ డిజిటల్‌గా లింక్ అయి ఉంటాయి. ప్రతీ మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంచుకున్న ప్రభుత్వం.. ఆయా గ్రామాల్లో భూభారతి ద్వారా భూముల సర్వేను చేస్తోంది. జిల్లాలోని జమ్మికుంట మండలంలో విలాసాగర్ గ్రామం ప్రభుత్వం ఎంచుకున్న పైలట్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటి. విలాసాగర్‌లో మొత్తం 386 సర్వే నెంబర్లు ఉండగా, అందులో 1,423 ఎకరాల 24 గుంటల భూమి ఉంది. 15 సర్వే నంబర్లలో 139 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 371 సర్వే నంబర్లలో 492 మంది రైతులకు సంబంధించిన 951 ఎకరాల భూమి ఉంది. మిగిలిన 333 ఎకరాల భూమి మానేరు వాగులో భాగంగా అధికారులు తేల్చారు.

# నీ సూసైడ్ నోట్ ఆధారంగానే కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం

**హైదరాబాద్ :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం లో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని ఆత్మహత్యాయత్నం చేసిన నిరుద్యోగి వేణు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసి ంది. ఈ మేరకు వేణును బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా పరా మర్శించారు. బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేసిన వేణుని ఆసుపత్రిలో పరామర్శించి కేటీఆర్ చేత ఫోన్ మాట్లాడించగా. వేణుకు ధైర్యం చెప్పిన కేటీఆ ర్ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం లేదని, నోటిఫికేషన్ల కోసమే ఆత్మహత్యాయత్నం చేసుకుంటే.. తాను వ్యక్తిగత ప్రేమ వ్యవహారంతో ఆత్మహత్యాయత్నం చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం తనపై దుష్ప్రచారం చేస్తోందని వేణు కేటీఆర్‌తో ఆవేదన



పంచుకున్నాడు. మా అమ్మ మానసిక వికలాంగురాలు. తనకు సొంత ఇల్లు లేనప్పటికీ కక్ష పూరితంగానే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నాడు. మా వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఛార్జ్ షీట్ అని ప్రెస్ మీట్ పెట్టి గట్టిగా మాట్లాడటం జరిగింది. దాని ఆధారంగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తామని, రాగానే దాని ఆధారంగానే న్యాయం చేస్తామని కేటీఆర్ వేణుకు భరోసానిచ్చారు.

# 'ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షోభంలోకి వ్యవసాయ రంగం

**కోదాడ, ఆగస్టు 04 :** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివే యబడుతుందని, ఎన్నికల్లో రైతులకు అండగా ఉంటామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారు స్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను దగా చేస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలం టూ ముఖ్య నాయకులతో కలిసి ఆర్డీఓ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన క్రాప్ లోన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు. గతంలో ప్రతి ఏడాది రైతులు పంట రుణాలను సులభంగా రెన్యువల్ చేసుకునేవారని ప్రస్తుతం బ్యాంకులో పాత రుణ మొత్తం అసలు, వడ్డీతో సహా చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని రైతులను తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. బ్యాంకులపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం వల్ల రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి



దాపురించిందన్నారు. ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ హామీని నిలబెట్టుకోలేదని, లో వోల్టేజీతో , ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, సకాలంలో నీరందకపోతే పంటలు ఎండిపోవడం ఖాయమని ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎరువుల రవాణాకిచ్చే ప్రైవేట్ ఆన్ లారీ (ఎఫ్ ఓ ఎల్) రాయితీని ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమన్నా రు. ఈ నిర్ణయంతో పీఏసీఎస్‌లు, డీలర్లు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తుందని ఈ భారం రైతుల పైనే పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# చేనేత మగ్గంతో అద్భుతం - 170 నిమిషాల్లోనే అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర తయారీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** రంగురంగుల దారాలను మగ్గంపై పేర్చి, తమ ఊపిరిని నూలు పోగులుగా మలచి, అద్భుతమైన వస్త్రాలను సృష్టించే వారే చేనేత కార్మికులు. చేనేత అంటే కేవలం ఒక వృత్తి కాదు. తెలం గాణ సంస్కృతి, వారసత్వానికి, కళా వైభవానికి సజీవ రూపం. అలాంటి గొప్ప కళ గురించి ఇప్పుడు విస్తృతంగా మాట్లాడుకునే విధంగా చేశాడు ఈ నేతన్న. అంతే కాకుండా చేనేత వృత్తి గురించి నిరంతరం ప్రపంచానికి చాటి చేప్పే ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఎంత కళా నైపుణ్యమున్న చేనేత కార్మికుడైనా పట్టు చీరను నేయాలంటే కనీసంగా ఒక్కరోజు పడుతుంది. అలాంటిది కేవలం 170 నిమిషా ల్లో చీరను నేసి అగ్గిపెట్టెలో పట్టే విధంగా రికార్డు నెలకొల్పారు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్. ఆగస్టు 7న అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల నేతన్నల కళా నైపుణ్యం, వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సాహసం చేశారు. అను కున్న సమయం కన్నా ముందుగానే చీరను నేసి, అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు




హరిప్రసాద్. చేనేత చరిత్రలో మైలురాయి : ఆగస్టు 3న ఉదయం 9:30 గంటలకు పట్టుచీర నేతను హరిప్రసాద్ తన యంత్రంలో పెట్టి ప్రారంభించాడు. 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు, 175 గ్రాముల బరువున్న చీరను 170 నిమిషాల్లో అంటే సరిగ్గా 12:20కి వేగంగా పూర్తి చేశాడు. ప్రత్యేక నైపుణ్యంతో ఆ చీరను మడిచి, ప్రముఖుల సమక్షంలో సాధారణ అగ్గిపెట్టెలో పెట్టి తన ప్రతిభను ప్రదర్శించారు. ఈ చీర తయారీలో సుమారు 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్పు పోగులు ఏమాత్రం తీసిపోకుండా సంప్రదాయ చేనేత మగ్గంపైనే ఈ అరుదైన ఘనత సాధించడం చేనేత చరిత్రలో చర్చనీయాంశంగా మారింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్?లో నమోదు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రికార్డును సాధించడం కోసం హరిప్రసాద్ ఏడాది కాలంగా రోజుకు 3 నుంచి 4 గంటల పాటు సాధన చేసినట్లు తెలిపారు. "నేను ఒక సంవత్సర కాలంగా కష్టపడ్డాను. రోజుకు 3 గంటల చొప్పున నేసి చీరల తయారీ చేసేవాడిని. మరమగ్గంతో పోటీ పడాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం సంతోషం గా ఉంది. ఈ చీర 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్పు పోగులతో 175 గ్రాముల బరువు ఉంటుంది. గతంలో +-20 లోగో నేసి ప్రధాని మోదీ గారికి పంపాం. 95వ మన్ కీ బాత్ కార్యక్రమంలో నా గురించి, మా సిరిసిల్ల పట్టణం గురించి మోదీ ప్రత్యేకంగా మాట్లాడా రు." - వెల్ది హరిప్రసాద్, చీరను నేసిన కార్మికు డుఒక చీరను ఎంత నైపుణ్యం ఉన్న నేత కార్మికుడు నేసినా కనీసం ఒక రోజు పడుతుంది. మర మగ్గం (ఆధునిక యంత్రం) మీద నేసినా అంతకన్నా ఎక్కువ సమయమే పడుతుంది. అలాంటిది మరమగ్గంతో పోటీ పడి, ఈ ఘనతను సాధించానని చెబుతున్నాడు హరి ప్రసాద్. శరీరంలోని అన్ని అవయవాలను ఏకీకృతం చేస్తే తప్ప ఇంత తక్కువ సమయంలో చీర నేయడం సాధ్యం కాదని చెబుతున్నాడు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..